


# గోడ

## అనామకుడు

సుబ్బారావు తమ ఊరొస్తున్నాడని ఎంతో సంతోషించాడు శంకర్. అదేమాట భార్యశ్యామలతోఅంటే ఆవిడ నవ్వేసింది.

అంతేకాదు ప్రస్తుతం సుబ్బారావున్న ఉద్యోగపు హోదాకి శంకర్‌తో మాట్లాడ్డం కాదుకదా, చూడనుకూడా చూడడండి.

ఆమాట శంకర్‌కి నచ్చలేదు.

సుబ్బారావూ తనూ ఎంతటిస్నేహితులు శంకర్‌కి చిన్నతనం గుర్తొచ్చింది.

ఉద్యోగరీత్యాతనుకాకినాడ,సుబ్బారావు హైద్రాబాదులో ఉంటున్నారు. కానీ ఇద్దరి చిన్నతనం చల్లపల్లిలోకదా గడిచింది. చల్లపల్లిని తలుచుకున్నపుడల్లాశంకర్‌మనస్సులో చల్లగాలులు వీస్తాయి.

ఊరుకి సగంమేర రాజుగారికోట. లోపలెక్కడో పెద్దమేడ. సాయంత్రం అయ్యేసరికి మేడంతా దీపాలు వెలిగించేవారు. దూరంగా ఆదీపాలుకనిపించేటట్లుకూర్చుని తనూ సుబ్బారావూ ఎన్ని కబుర్లు చెప్పుకునేవారో....

సుబ్బారావుకి తల్లి చిన్నప్పుడేపోయింది వాళ్ళనాన్న మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. పిన్ని వాణ్ణి సరిగ్గా చూసేదికాదు. అవన్నీ తనకి చెప్పుకునేవాడు.

రెండవభార్య నోటికి జడిసో, ప్రేమజల్లులో తడిసో-మరి సుబ్బారావు నాన్నవాణ్ణి పట్టించుకునేవాడుకాదు. పుస్తకాలు కూడా సరిగ్గా కొనిచ్చేవాడుకాడు. ఇంట్లో చదువు



కుందుకి అసలుతీరిక ఉండేదికాదు సుబ్బారావుకి.

వాడు తనింట్లోనే, తన పుస్తకాలతోనే చదివేవాడు.

అసలు స్కూల్‌ఫైనల్ పరీక్షలకి, సమయానికి వాళ్ళనాన్న డబ్బియ్యకపోతే ఫీజ్ కట్టింది తనే.

వాడు పరీక్ష పాసయ్యాడు తనది పోయింది.

అయినా వాణ్ణి ప్రోత్సహించి కాలేజికి పంపిందితనే. స్కాలర్‌షిప్‌తో వాడు చదువుతుంటే, అప్పుడపుడుచాలనపుడు డబ్బు సర్దిందితనే. డిగ్రీ అయ్యాక ఓ చిన్నఉద్యోగంలో చేరబోతుంటే వద్దనిబతిమాలిసివిల్ సర్వీసెస్‌పరీక్షకి చదవమనిసలహాఇచ్చింది.తనే.

అలాంటి తనని చూడకుండాఉంటాడా సుబ్బారావు. శ్యామలకేంతెలుసు తమ సంబంధం.

శ్యామల మెళ్ళో మూడుముళ్ళు వేసే శుభసందర్భానికి రమ్మనిరాస్తే ట్రెయినింగ్‌లో ఉన్నాను రాలేనని రాశాడు. పిల్లాడి బాలసారెకి రమ్మంటే, పని వత్తిడి వల్ల రాలేక పోతున్నానని రాసి పిల్లాడికి ఉంగరము చేయించమని వెయ్యి రూపాయలు పంపాడు.

ఆ చెల్లింపులతో రుణం తీర్చుకున్నాడు మీ ఫ్రెండని వేళాకోళం చేస్తుంది శ్యామల.

అతర్వాత కొన్ని బదిలీలయి, మజిలీలు మార్చి ప్రస్తుతం కాకినాడలోఉంటున్నాడు శంకర్. అక్కడకేదో ఆఫీస్ పనిమీదవస్తున్నాట్ట సుబ్బారావు. తనకి ఉత్తరంరాశాడు

రైలు రాడానికి చాలా ముందే స్టేషన్‌కెళ్ళాడు, సుబ్బారావుని రిసీవ్ చేసుకుందుకు. ప్లాట్‌ఫాం మీద తిరుగుతూ ఆలోచిస్తున్నాడు శంకర్ సాయంత్రం సుబ్బారావుని బీచ్‌కి తీసికెళ్ళాలి.వాడికి నీళ్ళంటే ఎంతో ఇష్టం, ఒకే ఒకసారి స్కూల్నుండి పిల్లలని మచిలీపట్నం తీసెకెళ్తే ఉన్నసమయమంతా మంగినపూడి సముద్రం నీళ్ళలోనే గడిపేశాడు సుబ్బారావు.

హైదరాబాద్‌లో ఎక్కడుంది సముద్రం 'సాగర్' లున్నాయి కాని ఒక్కదాన్లోనూ అలలుండవట.జానెడు ఉద్యోగం హాయిగా సెలవు పడేసి యెక్కడికివెళ్ళేందుకు కుదరదు.

పెళ్ళయిన కొత్తలో అత్తారింటికి ప్రతి పండక్కి వెళ్ళొచ్చేందుకే సరిపోయేది సెలవూ, జీతం. పిల్లలు పుట్టుకొచ్చాక అసలు కదిలేందుకే లేకుండా పోయింది.

లేకపోతేసుబ్బారావున్నందుకు హాయిగా ఓ నెల రోజాలు హైదరాబాద్‌లో గడిపి ఉండవచ్చు.

ఆలోచనలు ఆగాయి రైలుస్టేషన్‌కివచ్చి ఆగగానే.

సుబ్బారావు ఫుల్‌సూటులో ఫస్టుక్లాస్‌లోంచి దిగుతున్నాడు. వెనగ్గా మరోఇద్దరు దిగారు. శంకర్ అటు కదిలేలోగా- కలెక్టర్‌తో సహా పదిమంది సుబ్బారావునిచుట్టుముట్టేశారు.

సుబ్బారావు వాళ్ళమీద నుంచి అటూ ఇటూ చూస్తున్నట్లుఅనిపించిండి శంకర్‌కి

నవ్వుకున్నాడు-

తన్ని చూడగానే

'వాడు నా ఫ్రెండ్ నేను వాళ్ళింటికి వెళ్తున్నాను. మీరందరూ శ్రమపడివచ్చి

నందుకు థ్యాంక్స్'అనేసి తన దగ్గరకు వస్తాడు.

అలా అనుకున్నా శంకర్‌కి సుబ్బారావు తనవైపు చూడకుండా వాళ్ళతో వెళ్తుండడం కనిపించింది.

ముందు కొంచెం కోపం వచ్చింది కానీ తమాయించుకున్నాడు. తనువస్తానని అనుకునుండడు. అదీ కాక వాళ్ళు బలవంతం పెట్టి తీసుకుని వెళ్ళుంటారు.

శంకర్‌కి ఒకవైపు సంతోషంగా ఉంది.

తనని రోజూ తిట్టే ఆఫీసర్‌గారు కూడా ఆరోజు సుబ్బారావు ముందు వంగి వంగి నడుస్తున్నాడు. అదీ సుబ్బారావుతో మాటాడానికికాదు, సుబ్బారావుని కలుసుకుందుకి వచ్చిన కలెక్టర్‌గారి వెనగ్గా వచ్చాడు.

ఆయన ఎదురుగుండా సుబ్బారావు తనతో చనువుగా మాట్లాడాలని శంకర్ కోరిక.

ఇంకా సుబ్బారావు ఉంటాడుగా అని సమాధానపడ్డాడు. ఇంటికి వెళ్ళాడు.

"ఏరీ మీ ప్రాణస్నేహితులు" శ్యామల గొంతులో వెక్కిరింపు లేదుకానీ అలా వినిపించింది శంకర్‌కి

"నేను వెళ్ళేసరికి ట్రైనొచ్చేసింది" శంకర్ ఇష్టమై చెప్పలేదు అబద్ధం.

ఎలానూ సుబ్బారావుంటాడని సెలవు కూడా పెట్టాడు. ఇంట్లోఏంచెయ్యాలోతోచక పడుకున్నాడు.

పదకొండున్నరకి కలెక్టర్‌గారి బంగళా నుండి కబురొచ్చింది- సుబ్బారావు గారు శంకర్‌గారిని రమ్మంటున్నారని చెప్పాడు ప్యూను.

శంకర్ శ్యామలవైపు చూసి గర్వంగా నవ్వి పదవోయ్ వస్తున్నానంటూ డ్రెస్ చేసుకున్నాడు.

కలెక్టర్ బంగళా లోపల అడుగుపెడ్తూ అనుకున్నాడు శంకర్. సుబ్బారావే లేకపోతే ఈ బంగళాలోకి తనసలు ఎప్పుడైనా వెళ్ళేవాణ్ణేనా అని.

లోపలికి వెళ్ళాక ఏం చెయ్యాలో తోచ లేదు. అసలెటు వెళ్ళాలో ఏంటో అర్థంకాలేదు. ఎవరినో ధైర్యంచేసి సుబ్బారావుగారిని కలవాలన్నాడు.

తనకే ఆశ్చర్యంవేసిందిశంకర్‌కి సుబ్బారావుగారన్నందుకు. సుబ్బారావు గాడననమేకానీ, సుబ్బారావు గారనడం- ఎంత వింత!


సుబ్బారావుగారుచాలాపనిలో ఉన్నారు. మీ పేరు, పని రాసిమ్మన్నారాయన.

ఏం ఫర్వాలేదు, వాడే నన్ను రమ్మన్నాడు అందామనుకున్నాడుశంకర్, కానీ ఏదో అడ్డువచ్చిందిగొంతుక్కి, వాళ్ళిచ్చిన కాయితంమీద పేరు శంకర్అనిరాసి, పనిదగ్గర పర్సనల్ అని రాసిచ్చాడు.

ప్యూన్ దాన్ని లోపలకి తీసికెళ్ళాడు.

శంకర్ బయట కుర్చీలో కూర్చున్నాడు.

## జంధ్యాల శృంగారం



నా దృష్టిలో ప్రేమికుల మధ్య అనర్గళంకాని శృంగారమే శృంగారం! క్లబ్ డాన్సులే శృంగారం అనుకుంటే-ఆ తరహా శృంగారం నాకు ఇష్టం వుండదు. నేను దర్శకత్వం వహించే చిత్రాల్లో జయమాలిని, అనూరాధ- స్మిత లాంటి డాన్సర్లుండరు. అయినా శృంగారం వుంటుంది అన్నాడు జంధ్యాల.

శంకర్‌కిచాలాతమాషాగాఅనిపించింది. సుబ్బారావుచిన్నపుడు తమఇంటికిరావడం గుర్తొచ్చింది. యెన్నాళ్ళు వచ్చినా వాడికి తనఇంట్లో అలవాటుకాలేదు. సిగ్గుపోలేదు. ఇంటికివచ్చి బయట నిలబడేవాడు. అంతే. పిలవడంలేదు. ఇంట్లో వారెవరన్నాచూసి రమ్మనాలి. అప్పుడు కూడా తలవంచుకుని వచ్చేసేవాడు నేరుగా తన దగ్గరికి. దొడ్లో వేపచెట్టుకింద మంచం వేసుకుని కూర్చునేవారిద్దరూ. ఏదైనా అవసరంకోసం శంకర్ ఇంట్లో వాళ్ళెవరన్నాఅటువస్తే సుబ్బారావు ముడుచుకుపోయేవాడు.

అలాంటి సుబ్బారావు అందరితోమామూలుగా మాట్లాడేస్తూలోపలుంటే, తనుమొహమాటంగా బయట కూర్చున్నాడు. ఎలా వచ్చిందీ తేడా?

అలా ఆలోచనల్లో అరగంటపైనే గడిచింది.

ప్యూనొచ్చి అయ్యగారు రమ్మంటున్నారన్నాడు.

శంకర్ లోపలికెళ్ళాడు.

అదోపెద్దగది.రూమంతా మెత్తటికార్పెట్. పూర్తి ఎ.సి.లో చల్లగా ఉంది గది. అందులో అరెకరంవైశాల్యంఉన్నపెద్దటేబుల్. టేబుల్ ముందుకుర్చీలలో అందరూ మౌనంగా కూర్చుని వింటున్నారు టేబుల్ వెనగ్గా పెద్ద సింహాసనంలాంటి కుర్చీలో రాజుగారిలాకూర్చుని ఏదోచెప్తున్నాడుసుబ్బారావు.

వింటున్నవారిలో తన ఆఫీసర్ కూడా ఉన్నాడు. అందరిలోనూ ఫ్రీగా సుబ్బారావుని పలకరించలేక పోయాడు శంకర్. మాట్లాడానికి ఏదో బెరుగ్గా అనిపించింది.

సుబ్బారావు శంకర్‌ని చూశాడు.


ఓ కుర్చీచూపించి కూచోమన్నట్లు సంజ్ఞచేసి మళ్ళీ తనమాటల్లోపడిపోయాడు. శంకర్‌కి అది వేరే లోకంలాగ ఆ మనుషులకి తనకి చాలాదూరంఉన్నట్లు అనిపించింది సుబ్బారావు తనకి తెలిసిన. తనతో తిరిగిన వాడిలా అనిపించలేదు. మనసులో కూడా సుబ్బారావుగాడుఅనికాక, సుబ్బారావుగారు అనిపిస్తోందేమోనని అనుమానం వేసింది శంకర్‌కి.

ఇంకో ఇరవై నిమిషాలయ్యాయి. టైం ఒంటిగంటవుతుండగా సుబ్బారావు దగ్గరికి ఎవరోవచ్చి 'లంచ్ రెడీగా ఉంది సార్' అనగా విన్నాడు శంకర్.

తనని పదకొండున్నరకి పిలిచాడంటే భోజనానికి తనతోఇంటికన్నావస్తాడు లేదా ఆ లంచ్‌కి తన్నికూడా పిలుస్తాడని అనుకున్నాడు శంకర్. సుబ్బారావు లేచి తన ముందున్న వాళ్ళతో మళ్ళీరెండుగంటలకి కలుస్తానని, శంకర్‌వైపుతిరిగి, పనయ్యాక సాయంత్రం ఇంటికి వస్తానని చెప్పి వెళ్ళిపోయాడు.

శంకర్‌కి సంతోషించాలో లేదో తెలియలేదు.

సాయంత్రంవస్తానని చెప్పడానికి తన్ని



ఇంతదూరం పిలవాలా, ఫ్యాన్‌చేత చెప్పి పంపించచ్చుకదా అనిపించింది. నిజంగానే మాట్లాడాలని పిలిచాడేమో. తక్కిన పనుల హడావిడివల్ల కుదిరివుండదని మనస్సు సమాధానపరచుకున్నాడు.

ఒకసారి చల్లపల్లి నుంచి వచ్చిన వెంకన్న గుర్తొచ్చాడు. ఆరోజు ఆఫీస్‌లో ఇన్‌స్పెక్షన్ జరుగుతోంది. కొంచెంసేపుకూర్చోమని చెప్పి, తర్వాతకూడా ఏం మాట్లాడకుండా వాణ్ణి పంపించేసినపుడు వాడు ఇలావే ఫీలయ్యుంటాడు. కాని వాడికెలా అర్థమవుతుంది ఆఫీసు పనిఒత్తిడి.... అదే ప్రస్తుతంసుబ్బారావు కష్టమయ్యుంటుంది- అంతేకానీ తనతో మాట్లాడ్డంఇష్టంలేక కాదు

అదీకాక సాయంత్రం వస్తానన్నాడు. అంటే రాత్రి భోజనానికే అయ్యుంటుంది.

ఇంటికినడుస్తూఆలోచిస్తున్నాడుశంకర్.

అంతకు ముందు సుబ్బారావు తమ ఇంట్లో తిన్నరోజుల్లో-

దోసకాయపప్పు, కొరివికారం ఉంటే మరేం అవసరమయ్యేదికాదుసుబ్బారావుకి.

అన్నమంతా పప్పుకలుపుకుని కారంతో పాటు తినేసేవాడు.

అంతా అయ్యాక మజ్జిగతాగేవాడు.

కూరల్లో వంకాయ బాగా ఇష్టం.

శ్యామలతో అవన్నీ వివరంగాచెప్పాడు.

పప్పు మరీ నీళ్ళగానూ, ముద్దగానూ ఉండకుండా చెయ్యమన్నాడు.

వంకాయల్లో కారంపెట్టి వండమన్నాడు అంతా హడావిడి చేసేశాడు.

పిల్లలిద్దరికి సుబ్బారావంకుల్ వస్తున్నాడని చెప్పాడు. సాయంత్ర మవుతుందనగానే వాళ్ళకి స్నానం చేయించి మంచిబట్టలేసి తలలు దువ్వి రెడీ చేశాడు. ఇంటిని కూడా ఎడా పెడా సర్దేశాడు.

ఆరింటికివంటంతాసిద్ధంచేయించేశాడు.

ముందుగదిలోకూర్చున్నారు నలుగురూ.

చిన్నప్పుడు చల్లపల్లి రాజాగారి కోటలో పులులు దగ్గరనుండి, ఎన్నో విశేషాలు చెప్పాడువాళ్ళకి శంకర్. తనూసుబ్బారావు ఎంత సఖ్యంగా ఉండేవారో, ఏమేంపనులు చేసేవారో చెప్తూనే ఉన్నాడు.

ఏడుంపావు అవుతుండగా ఇంటిముందు కారాగింది.

వచ్చేశాడు అంటూ ఒక్క ఉదుటున లేచాడు శంకర్.

శ్యామల లేచేసరికి శంకర్ గుమ్మందగ్గరకి, శ్యామల గుమ్మందగ్గరికి చేరేసరికిశంకర్ కారుదగ్గరకి వెళ్ళాడు.

పిల్లలందరూ అంకుల్‌కి గుడీవెనింగ్ చెప్పడానికి సిద్ధంగా, శ్యామల వెనకనిల్చున్నారు.

కారులో సుబ్బారావు లేడు. ఎవరో దిగి శంకర్‌తో చెప్పారు- "సుబ్బారావుగారికి రాజమండ్రిలో అర్జంటుపనితగిలింది.అలా

## పెళ్ళంటే...



*పుణ్యంకొద్దీ పురుషుడు, దానంకొద్దీ బిడ్డలు అనే కర్మసిద్ధాంతం నమ్ముతాను. అందుకే నామనసును అర్థంచేసుకునేమగాడు దొరకాలని ప్రార్థిస్తుంటాను. మరో ఏడాది దాకా పెళ్ళి ఆలోచనే లేదు అంటోంది జయప్రద.*

వెళ్ళిపోయారు. సాయంత్రం మీ ఇంటికి వస్తానన్నారటగా. రాలేక పోతున్నానని చెప్పమన్నారు. మిమ్మల్ని తప్పకుండా హైద్రాబాద్ రమ్మన్నారు" వచ్చినవాళ్ళు కారెక్కి వెళ్ళిపోయారు.

శంకర్ వెనక్కి తిరిగేసరికి పిల్లలిద్దరి మొహాల్లోనూ అబద్ధంచెప్పావుకదూ అన్నట్లు ప్రశ్నార్థకం కనిపించింది. శ్యామల మొహంలోమాత్రం కొంటెతనపు నవ్వు కనిపించినట్లయింది శంకర్‌కి.

"అర్జంట్‌పనిట పోయాడు వెధవ. పెద్ద ఉద్యోగం వచ్చేసరికి కళ్ళు నెత్తికొచ్చాయి చిన్నప్పటినుండి ఫ్రెండ్ నన్న గుర్తేలేదా? చేసిన సాయాన్ని అప్పుడే మర్చిపోయాడు ఇడియట్" లోపల కుర్చీలో కూర్చుంటూ అరిచేశాడు శంకర్.

"మీకి కోపంఎందుకొచ్చింది? ఆయనతో సరదాగా గడపలేకపోయినందుకా? ఆయన మీ సాయానికి కృతజ్ఞతలు చెప్తూ మీతో మాట్లాడనందుకా?" శ్యామల మరోకుర్చీలో కూర్చుంటూ అడిగింది.

"ఏరాయైతేనేం....?" శంకర్ గొంతులో ద్విగుణీకృతమైన కోపం.

"నేనొకటి చెప్పనా మీకు? కొన్నాళ్ళ క్రితం వెంకన్న అనే మీ చిన్ననాటిపాలేరు మిమ్మల్ని చూడ్డానికి వచ్చినపుడు మీరేం చేశారు? మీకతనితో మాట్లాడ్డం ఇష్టంలేకనా? ఆరోజు మీ పనులహడావిడిఅలాంటిది.

మీకొక్కపం వచ్చినాసరే నిజంచెప్తున్నా. మీ గుమాస్తాగిరీకన్నా ఆయనదిచాలాపెద్ద ఉద్యోగం. పెద్దపెద్ద ఆఫీసర్లు, కంట్రాక్టర్లు, మంత్రులు ఆయనతో ఉంటూంటారు. అంతెందుకు మీరు లేటుగా వెళ్తే కేకలేసే మీ ఆఫీసర్, ఆయనకి పది రాంకులకింద.

అన్ని పనుల్లో అంత హడావిడిగా ఉండే ఆయన తను వస్తున్నట్లు మీకు రాసి, మధ్యాహ్నం రమ్మని, సాయంత్రం రాలేకపోతున్నట్లుచెప్పించడమేఆశ్చర్యం. అంత విశ్వాసం లేని మనిషయితే మనకివన్నీ చెప్పడం ఎందుకు?

ఆయన గొప్పచాటుకోడానికని మీరనుకుంటే అది మీ భ్రమ. ఆయనున్న హోదాకి ఆయన మనదగ్గర చూపించుకోవాల్సిందేం లేదు. జిల్లా కలెక్టరే ఆయనకు స్వయంగా ఎదురెళ్ళి స్వాగతం చెప్తాడు. కారెక్కించి పంపిస్తాడు మనమెంత?

జీవితానికి పరిధులుంటాయి. మీ స్నేహం పరిధివేరు. మీ ఉద్యోగాల పరిధివేరు. అందులో ఇదీ, ఇందులో అదీ ఇమడవు. ఆయన తప్పులేదు. ఆయన పొజిషన్‌లో మీరున్నా అంతే.

ఇప్పుడాయన డబ్బులేక మీ దగ్గర కొచ్చే సుబ్బారావుకాదు. అదిమీరు గుర్తుంచాలి.

కొంతవరకూ ఈ విషయాన్ని మీరూ కాదనలేరు. లేకుంటే పొద్దున్న రైల్వేస్టేషనులోనో, ఆఫీసులోనో ఏరా సుబ్బారావ్ అని మాట్లాడలేదేం. ఆయన హోదా ముందు మీరు చిన్నబోయారా? ఆయన చుట్టూ ఒకగోడ మీక్కనిపించిందా"

శంకర్‌కిగోడకనిపించడం నిజమేనేమో అనిపించింది. ఆగోడ ఏంటి ఆలోచిస్తున్నాడు శంకర్. ఆ విషయం తెలిసిన శ్యామల మాత్రం "ఇంక భోజనానికి రండి" అంటూ పిల్లలతో కదిలింది.




Phones: 3700 & 4010

డా.పి.వి.కె. రావ్- సెక్సు స్పెషలిస్ట్

వైద్య విద్వాన్, వైద్యాచార్య

హస్తప్రయోగం, అంగం చిన్నదగుట, నరముల బలహీనత, సుఖవ్యాధులకు, పిచ్చి, మతిభ్రమలకు ఆయుర్వేదచికిత్స. పోస్టు ద్వారా చికిత్సకలదు. స్వయంగా పరీక్షించి సలహాలు, మందులు యివ్వగలము. ఆయుర్వేద ఇంజెక్షన్లు, విద్యుచ్ఛక్తి పరికరములతో ప్రత్యేక చికిత్స: రావూస్ క్లినిక్, టి.బి.రోడ్, తెనాలి.